# సమస్య పరిష్కారము – నిర్ణయ సామర్థ్యము

ఈ మోడ్యులును 6 భాగములుగా విభజించి తెలుసుకోవచ్చు.

1. సమస్య పరిష్కార అవసరము .
2. సమస్య నిర్వచనము.
3. సమస్య యొక్క అనేక ధృక్కోణములు
4. సమస్యల కారణములు
5. భిన్న ఆలోచనలు .
6. .సమస్యల నివారణా పద్ధతులు.

ఇంటిలోగాని మనము చేసే ఉద్యోగములో కాని కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయి .ఈ సమస్యలను పరిష్కారించడము చాల అవసరము. కొన్నిసార్లు మనము సమస్య అనుకొన్నది అసలు సమస్యే కాకపోవచ్చు. వృత్తిలో మంచిస పురోగతి ఉండాలంటే సమస్యలను పరిష్కారము చేయాలి. సమస్యలను ఎప్పుడు ఒక క్రమపద్ధతిలో పరిష్కారము చేయాలి.

**సమస్య నిర్వచనము:** సామాజిక పరమైనదైనా, ఆర్ధిక పరమైనదైనా, శాస్త్ర సాంకేతిక పరమైనదైనా ప్రజలు ఏదైతే అవాంచనీయమైన స్థితి అని భావించి సరిద్దిద్దాలను కుంటారో దానిని సమస్య అనవచ్చు. **సరళంగా చెప్పాలంటే సామాజిక సంబంధాల్లో ఏర్పడే ఘర్షణ లేదా భేదాలను సమస్య అనవచ్చు.**

## సమస్య యొక్క అనేక ధృక్కోణములు :

**ఒక అటవీ శాఖాధికారి 2500 మొక్కలు నాటడానికి నిర్ణయించారు. ఇట్టి మొక్కలను స్కూల్ ఆవరణలో నాటదడానికి నిర్నయించి కలెక్టర్ గారిచే ఉత్తర్వులు ఇప్పించారు. మొక్కలు నాటబడినాయి. కొంత కాలానికి ఆ మొక్కలు వాడిపోయాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి .కలెక్టర్ గారు తదుపరి ఈ విషయాన్ని రివ్యూ చేయలేదు. అటవీ శాఖాధికారి శ్రద్ధ పెట్టలేదు . మొక్కలు నాటేటప్పుడు ప్రిన్సిపల్స్ ను మరియు విద్యార్థులను విశ్వాసములోకి తీసుకోలేదు.**

**మొక్కలకు నీరు పోయమని ప్రిన్సిపాల్, గార్డ్ కు చెప్పినా అతను నీరు పోయుటలో శ్రద్ధ కనపరచ లేదు. ఇలా చాలా కోణాలు ఉంటాయి.**

## సమస్యల కారణాల విశ్లేషణ:

సమస్యలు వచ్చినప్పుడు అసలు సమస్య ఎక్కడ ఉన్నదని గుర్తించడము, సమయానుగుణంగా మంచి నిర్ణయము చేయడము,నిర్ణయాలను పకడ్బందిగా అమలు చేయడము చేయాలి.

ఒక్కరు గాని, సమూహముగాని పరిస్థితులను భేరీజు వేసుకొని వాటికి ఒక క్రమ పద్ధతిలో పరిష్కారము కనిపెట్టడమును **సమస్య పరిష్కారము ( problem solving )** అనవచ్చు.

సమూహములోని అందరు వ్యక్తులకు మధ్య సత్సంబంధాలు అవసరము అయినప్పటికీ అందరుగాని లేదా ఒక్కరు గాని పరిష్కారమునకు చేసే ప్రయత్నాన్ని అందరు ఒప్పుకోవాలి .

అసలు సమస్యను గుర్తించి పరిష్కారము చేయాలంటే క్రమ పద్ధతిలో సాగాలి. సమస్య ఏమి, సమస్య ఎక్కడ , సమస్య ఎప్పుడు , సమస్య కారణము ఎవరు అనే నాలుగు ప్రశ్నల క్రమంలో సాగాలి.

ఉదాహరణకు **స్వచ్ఛ భారత్ అభియాస్** కార్యక్రము ఒక గ్రామములో తీసుకొంటే. అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని గ్రామాల ప్రజలను కాలకృత్యాలకై అరుబయటికి వెల్లకుండా నిరోధించలేక పోతున్నారు .

**పెద్దసమస్య(major problem):** ఒక గ్రామమును కాలకృత్యాలు ఆరుబయట తీర్చుకొనుట నుండి పూర్తి విముక్తి (ODF) గా ప్రకటించ లేక పోవుట.

**సమస్య ఏమిటి (WHAT)**: ఎన్నో మరుగు దొడ్లను నిర్మించినప్పటికీ ప్రజలు కాలకృత్యాలు తీర్చుకొనుటకు ఇంకా ఆరుబయటకు వెళుతున్నారు .

**ఎక్కడ( WHERE):** గ్రామానికి 500మీటర్ల దూరంలో ప్రజలు ఈ సమస్య వస్తున్నది

**ఎప్పుడు (WHEN):** మరుగుకు వెళ్ళినప్పుడు ఎవరైనా చూడకుండా సాధారణంగా ఈ సమస్య తెల్లవారుజామున మరియు సంధ్యా సమయమున ఎక్కువగా ఉంటుంది.దీనిని బట్టి ప్రజలు ఇది సిగ్గుపడే విషయమని భావిస్తున్నారని తెలుస్తున్నది.

**ఎవరు (WHO):** ఆరుబయల్లో కాలకృత్యాలు తీర్చుకునే వారంతా సాధారణంగా పెద్ద వారే. బడి పిల్లలు వెళ్లరు.

**సమస్య ఏమిటి-** అర్థవుతున్నదేమంటే ప్రజల ప్రవర్తనలో మార్పు రావాలి.

**సమస్య ఎక్కడ అంటే-** గ్రామానికి 500 మీటర్ల దూరములో అంటే ప్రజలకు గ్రామ పరిశుభ్రత పట్ల అవగాహన ఉన్నదని తెలుస్తుంది.

**ఎప్పుడు అంటే** – తెల్లవార్జుజామున మరియు సాయంత్ర సమయమున అంటే ప్రజలు పగటి వేళల్లో ఆరుబయటికి వెల్లడానికి సిగ్గుపడుతున్నారని అర్థమైనది.

**ఎవరు అంటే**: గ్రామములోని వయోజనులు .అంటే పాత పద్ధతులను వారు వదలు కోలేక పోతున్నారని అర్థము. వారిని పాట పద్దతులు వడలు కొనేలా చేయాలి. ఈ సమస్య పరిష్కారానికి కొత్త పద్దతులు పాటించాలి. గ్రామ పర్యవేక్షణ కమిటి సభ్యులు, బడి పిల్లలు ప్రజలు ఈ విధంగా వెళ్ళకుండా వారిపై **నిఘా** ఉంచాలి.

అందుకే సమస్య మూల కారణాలను విశ్లేషించాలి .సమస్యకు కారణాలు అనేకము ఉండవచ్చు. అందులో కొన్నింటికి పరిష్కార మార్గాలు అంతకు ముందే ఉండవచ్చు. కొన్నింటికీ అసలు కారణాలు వెతుక్కొని సమస్య పరిష్కార మార్గాలు అన్వేషించాల్సి ఉంటుంది. ఇందుకై ఎందుకు (WHY), ఎందుకు (WHY), ఎందుకు (WHY) విధానము ద్వారా సమస్యకు పరిష్కార మార్గాలు వెతుక వచ్చును.

**ఉదాహరణ:** ఒక కార్యాలయములో ఒక సహాయకుని దగ్గర అనేకమైన ఫైల్స్ ఉన్నాయనుకుందాము. దానికి కారణము వెతకాలంటే .

1. సహాయకుడు తన ఫైల్స్ ను పరిష్కారము చేయలేక పోతున్నాడు-**ఎందుకు** .

2. సిబ్బందిపై అధికభారము పడింది - **ఎందుకు** .

3. సిబ్బంది సరిగ్గా పని చేయడములేదు **-ఎందుకు** .

సిబ్బందిపై ఎందుకు అధిక భారము పడింది .అంటే ఉండవల్సినంత సిబ్బంది లేరు.
కొన్ని పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి .సిబ్బంది సరియగు శిక్షణ లేకపోవచ్చు.
సిబ్బంది యందుకు సరిగ్గా పనిచేయడములేదు – వారికి సరియైన శిక్షణ లేదు .

ఇలా ఒక్కొక్క సమస్య బయటికి వచ్చి వాటికి పరిష్కారమార్గాలు కనుక్కొనే వీలు దొరుకుతుంది. సమస్యలకు క్రమ పద్దతిలో అంచెలంచెలుగా పరిష్కారాలు వెతకాలి.

**SCAMPER** విధాన పద్దతిలో సమస్య పరిష్కార విధానములు చూద్దాము.

**S- SUBSTITUTE –ప్రత్యామ్నాయ పరిష్కార పద్ధతి :** పదే పదే తలయెత్తే సమస్యకు ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను వెతకాలి. ఉదాహరణకు : బి .టి. రోడ్ (తారు రోడ్ ) వర్షాకాలములో నీరు అగుటవలన పూర్తిగా పాడయి ప్రజలకు అసౌకర్యములు కలుగుతాయి. అలాంటి చోట కాంక్రీట్ లేదా రబ్బర్ రోడ్ లను వేయుట ప్రత్యామ్నాయ పరిష్కారము అవుతుంది.

**C-COMBINE- సంయుక్త పరిస్కార పద్ధతి: ఒక్కొక్క సమస్యకు ఒకే ఒక పరిష్కారము ఉండవచ్చు. కొన్నిసార్లు ఆలోచనల సమాహారము అయిన సంయుక్త పరిష్కారము ఉండవచ్చు. ఉదా : ఫోన్ ,కెమెరా, స్కానర్, ఇంటర్నెట్ ఇంకా ఇతర అనేక పనులకు అనువుగా ఉన్న మొబైల్ ఫోన్ అని చెప్పవచ్చు.**

**A-ADAPT– అనుసరణ పరిష్కార పద్ధతి : కొన్ని సమస్యలకు సాధారణంగా ఒకే పరిష్కార మార్గము ఉంటుంది. దాని మనము అనుసరించవచ్చు.కొన్నిసార్లు సమస్యల పరిష్కారానికి కొత్త ఆలోచనా విధానాలు ,సాంకేతిక విషయాలను అనుసరించవచ్చు.**

**ఉదా : మరుగు దొడ్లలో సింగల్ పిట్ విధానము ఉండేది దానికి బదులుగా డబల్ పిట్ పద్దతిలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. దీని వలన సమయము, నీరు, ఆర్థికవనరులు వ్యర్థము కాకుండా చూడవచ్చు. పైగా ఆర్గానిక్ ఎరువు లభిస్తుంది .**

**M-MODIFY- మార్పు పరిష్కార పద్ధతి :** ప్రస్తుతము పాటిస్తున్న పరిష్కారము సరిపోకపోతే అందులో మార్పు చేసి ఉత్పన్నమైన సమస్యకి పరిష్కారము చూపవచ్చు. ఉదా : ప్రభుత్వము ఇస్తున్న గ్యాస్ సబ్సిడీ అంతకు మునుపు గ్యాస్ కంపెనీలకు బదిలీ అయ్యేది. దాని వలన ప్రజలకు ప్రభుత్వము గ్యాస్ సబ్సిడీ ఇస్తున్న విషము తెలియక పోయేది. ఇలాంటి అపోహ తొలగించుటకు ప్రభుత్వము ప్రస్తుత పద్ధతి లో మారుపు చేసి , గ్యాస్ సబ్సిడీ వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయిస్తున్నది . ప్రజలకు సబ్సిడీ డాకిన సంతోషం ఉంటున్నది.

**E-ELIMINATE- తొలగింపు పరిష్కార పద్ధతి :** ఒక సమస్యకు ఒకే పద్ధతి ఉపయోగపడ్డపుడు మరియు వ మరొక విధంగా వినియోగపడనప్పుడు తొలగించే పద్ధతిలో పరిష్కారము కనుగొన వచ్చును.

**ఉదా :** ఇంతకు మునుపు కేబుల్ ఫోన్ ఉంది ,తానూ ఉన్నచోటికి ఫోన్ తీసుకురావడానికి వీలు లేక , ఫోన్ ఉన్నచోటికే వెళ్లి మాట్లాడాల్సి వచ్చేది. ఇది వినియోగ దారులకు అసౌకర్యంగా ఉండేది . దానితో అది కార్డ్లెస్ ఫోన్ ల ఆవిష్కరణకు నా౦ది పలికింది . కేబుల్ ఫోన్లు తొలగించి , వాటి స్థానములో కార్డ్లెస్ ఫోన్ వచ్చాయి .

**R-REDUCE- తగ్గించు పరిష్కార పద్ధతి :** కొన్ని సార్లు ఉన్న వాటిని తగ్గించాడ్మ ద్వారా పరిష్కారములు సూచించవచ్చు . ఉదా : పెళ్ళిళ్ళ లోను ,మధ్యాహ్న భోజన పథకములోను ఆహారము వృదా కాకుండా తగ్గి౦చడము ద్వారా పరిష్కారము సూచించవచ్చు.

**DIVERGENT THINKING (విభిన్న ఆలోచనలు ):** సమస్యలకు మూస పోసిన పరిష్కార మార్గాలు పాటించుట మాని విభిన్న తరహ ఆలోచనలతో పరిష్కారములు వెతకాలి . **ఉదా :** దూరంగా ఉన్న ఒక కాలేజీకి వెళ్ళడానికి విద్యార్థులకు అందుబాటులో ఒకటి లేదా రెండు బస్సులు ఉండడము , అవి వచ్చినా క్రిక్కిరిసి ఉండడము , ఒక్కొక్కసారి బస్సు స్టాప్కు దూరంగా నిలపడ౦ చేత అసౌకర్యానికి గురయి విద్యార్థులు అనేక సార్లు గొడవకు దిగడము , బస్సు సిబ్బంది సమ్మె చేయడము , బస్సుల అద్దాలు పగలగొట్టి నష్టము కలిగి౦చడము వంటి

**చర్యలకు పాల్పడేవారు. విద్యార్థులపై కేసులు బుక్ చేసి శిక్షించడముద్వారా ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారము కాదు. పైగా విద్యార్థుల భవిష్యత్తు నాశనము అవుతుంది. అలా౦టి విద్యార్థులు అసాంఘిక శక్తులకు ఉపయోగపడి మరో సమస్యగా మారుతారు . ఈ పరిష్కారము వల్ల ప్రయోజనములేక పోగా ఇతర సమస్యలకు దారితీస్తుంది.** **క్రియాశీలతగల అధికారి** ఉంటే వెంటనే కాలేజీ యాజమన్య౦తో చర్చించి, విద్యార్థులతో సమావేశము ఏర్పాటు చేసి ,ఏ సమయములో విద్యార్థులకు సమస్య ఏర్పడుతుంది , ఉన్న పరిస్థితుల్లో ఎలా౦టి ఆర్థిక భారము పడకుండా ఎలా పరిష్కరించాలి అన్న విషయములో అందరిని భాగస్వామ్యులను చేసి సలహా తీసుకోవడ౦ , సమస్య వచ్చినప్పుడు కాలేజీ యాజమాన్య౦ ద్వారా గాని , విద్యార్థులతో ఒక కమిటీ వేసి ఆ కమిటీ అధ్యక్షుడు సమస్య సమాచారాన్ని బస్సు యాజమాన్యానికి తెలియ జేసేలా ఏర్పాటు చేసి అటు విద్యార్థులకు సమస్య లేకుండాను మరియు బస్సు నిర్వహణ సంస్థకు ఎలాంటి నష్టము కలుగకుండా ఏర్పాటు చేయవచ్చు. ఇలా విభిన్న ఆలోచనలతో సమస్యకు శాశ్వత పరిష్కారము సాధించవచ్చు.